కర్నూలు | నంద్యాల
వార్త
4 డిసెంబర్ , 2023 సోమవారం పేజీలు 4

## మత్స్యకారులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**-రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు**



**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 3, ప్రభాతవార్త:**

మత్స్యకారులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పల రాజు వినతులు సమర్పించడానికి వచ్చిన మత్స్యకారులకు సూచించారు. ఆదివారం స్థానిక గేస్ట్‌హౌస్‌లో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని మత స్యకారుల నుండి రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు వినతులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత ్వం మత ్స్యకారుల సంక్షేమం కొరకు ఎనో ్నసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అర్హులైన వారందరు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ మత్స్యకారుల సంఘం ప్రసిడెంట్ మరియు కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల మత్స్యకారుల సాంప్రదాయ మత్స్యకారుల పిల్లల విద్యాభ్యాసం కొరకు ప్రతే ్యక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని మత్స్య కారులకు ఉచితంగా నాణ్యత గలిగిన చేప పిల్లలను అందించాలని ఉచితంగా వాహనాలను అందించాలని మత్స్యకారుల కొరకు యూనివర్శిటిలలో ఫిషరీస్ కోర్సు లు ఏర్పాటు చేయాలని అవకాశం ఉన్నచోట చేప పిల్లలను విదేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు కల్పించాలని, బెస్త కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని, చెరువులు, కుంటలు దురాక్రమణకు గురికాకుండా కాపాడాలని రాయలసీమలో బెస్తవారికి వేట నిసిద్ధ సమయములు వేట నిషిద్ధ భృతిని కల్పించాలని నంద్యాల జిల్లాలోని గని గ్రామంలో గత ఆరు సంవత ్సరాల క్రితమే 240 ఎకరాల విస్తీర్ణం గల మిని ట్యాంకును నిర్మించడం జరిగింది ఆ ట్యాంకు మత్స్యకారుల సొసైటికి అనుసంధానం చేసి అందులో 95 మంది సభ్యులకు సొసైటిలో సభ్యత్వం కలి ్పంచి మా వృత్తిని మళ్లి కొనసాగించేలా అవకాశం కల్పించాలని కోరుతూ గని గ్రామ బెస్త తెలుగుగంగ పుత్ర సంక్షేమ సంఘం వారు వినతులను సమర్పించారు. వీటన్నింటిని ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్తామని మంత్రి వినతిదారులకు తెలియజేశారు. రాజ్యసభ సభ్యులు మోపి దేవి వెంకటరమణ, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు శాసన సభ్యులు హాఫిజ్‌ఖాన్, కర్నూలు, నంద్యాల ఫిషనరీస్ డిడిలు శ్యామలమ్మ, రాఘవరెడ్డి, మత్స్యశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి.. బీజేపీతోనే సాధ్యం..!

**- మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయకేతనం**

**ఆదోనిటౌన్, డిసెంబర్03, ప్రభాతవార్త;**

దేశం యొక్క అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ప్రకాష్‌జైన్, విట్టా రమేష్‌లు పేర్కొన్నారు. ఆదివారం మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అఖండ మెజార్టీతో గెలవడంతో ఆదోని పట్టణంలో బీజేపీ నాయకులు విజయోత్స వ సంబరాలను జరుపుకున్నారు. బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంచి పెడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మలేకర్ శ్రీనివాసులు, శ్రీరాములు, నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆ మూడు రాష్ట్రాల్లో బీజేపీ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. తెలంగాణలో నైతికంగా 18 శాతం ఓట్లతో భారతీయ జనతా పార్టీ గెలిచిందన్నారు. దేశంలో ప్రజలు గమనించిన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీజేపీ విజయానికి బీజేపీ కార్యకర్తలు కృషి చేస్తున్ననమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లోకేష్, మహాదేవ్, దేవేంద్ర, ఆచారి, అంజయ్, బాలాజీ, అంజి, కాశీ తదితరులు పాల్గొన్నారు.



## నువ్వా..నేనా..!





- దమ్ముంటే ఇండిపెండెంట్‌గా పోటీచేయాలంటున్న తిక్కారెడ్డి
- ఇండిపెండెంట్‌గా పోటీకి సిద్దమంటున్న బాలనాగిరెడ్డి
- నన్ను ఓడించడం నీతో కాదంటున్న ఎంఎల్‌ఏ
- ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా అంటున్న టిడిపి ఇంఛార్జ్
- మంత్రాలయంలో మొదలైన రాజకీయ వేడి
- నియోజకవర్గంలో కలియ దిరుగుతున్న ఇద్దరు నేతలు
- ఈసారి హోరాహోరీ పోరు తప్పదా..!?

మంత్రాలయం నియోజకవర్గంలో అప్పుడే రాజకీయ వేడి మొదలయ్యింది.సార్వత్రిక ఎన్నికలకు ఆరునెలల ముందే మంత్రాలయం రాజకీయం రంజుగా మారింది.నియోజకవర్గంలో ఇద్దరు నేతలు నువ్వా..నేనా సై అంటూ రాజకీయ రణరంగంలో కత్తులు దూస్తున్నారు. ఒకరు మూడుసార్లు ఎంఎల్‌ఏగా గెలిచి ఓటమి ఎరుగని నాయకుడయితే మరొకరు ఈసారి ఎలాగైనా గెలిచి ఎంఎల్‌ఏ అవ్వాలన్నది మరొక నాయకుడి లక్ష్యం.దమ్ముంటే ఇండిపెండెంట్‌గా పోటీచేయాలంటూ తిక్కారెడ్డి బాలనాగిరెడ్డికి సవాల్ విసిరారు.ఈ సవాల్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎంఎల్‌ఏ తిక్కారెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి తాను సిద్దంగా ఉన్నట్లు బహిరంగంగా ప్రకటించారు.ఈ ఇద్దరు నేతల సవాళ్ళు ప్రతిసవాళ్ళతో మంత్రాలయం రాజకీయం మరింత వేడెక్కింది.

**మంత్రాలయం,డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో మంత్రాలయం నియోజక వర్గంగా ఏర్పడింది. 2009 ఎన్నికల్లో మంత్రాలయం ఎంఎల్‌ఏ అభ్యర్థులుగా టిడిపి తరుపున బాలనాగిరెడ్డి పోటీచేయగా కాంగ్రెస్ పార్టీ తరుపున వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన దళవాయి రామయ్య పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో టిడిపి తరుపు పోటీచేసిన బాలనాగిరెడ్డి దళవాయి రామయ్యపై సుమారు 7000 ఓట్లతో మంత్రాలయం మొట్టమొదటి ఎంఎల్‌ఏగా విజయం సాధించారు. ఎంఎల్‌ఏగా విజయం సాధించిన మూడు నెలలకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే రాజశేఖర్‌రెడ్డి అకాల మరణం చెందడంతో రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్‌మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక అప్పటినుండి నేటివరకు జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటున్నారు. అనంతరం 2014 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ తరుపున బాల నాగిరెడ్డి పోటీ చేయగా టిడిపి తరుపున పాలకుర్తి తిక్కారెడ్డి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో తిక్కారెడ్డిపై బాలనాగిరెడ్డి సుమారు 12,000 ఓట్లతో గెలు పొందారు. తిరిగి 2019 ఎన్నికల్లో వైసిపి పార్టీ తరుపున బాలనాగిరెడ్డి పోటీచేయగా టిడిపి పార్టీ తరుపున మరోమారు తిక్కా రెడ్డి పోటీచేశారు. ఈ ఎన్నికల్లో కూడా బాలనాగిరెడ్డి తిక్కారెడ్డిపై సుమారు 23,000 ఓట్లు భారీమెజార్టీతో గెలిచారు. దీంతో ముచ్చటగా మూడుసార్లు ఎంఎల్‌ఏగా విజయం సాధించి నియోజకవర్గంలో తిరుగులేని నేతగా ఉన్నారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు నాయకులు అప్పుడే సిద్ధమయ్యారు.!

● వివరాలు 2లో

## సిఎం సహాయనిది.. గొప్ప వరం

**– పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**

**వెల్దుర్తి, డిసెంబర్3, ప్రభాతవార్త**

సిఎం సహాయనిధి బాధిత కుటుంబసభ్యులకు గొప్ప వరమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. పత్తికొండ నియోజక వర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, క్రిష్ణగిరి మండలాలకు చెందిన బాధిత కుటుంబాలకు సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 11లక్షల రుపాయల చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే శ్రీదేవి పంపిణీ చేశారు. ఆయా మండలాలకు చెందిన వల్లాగి సుధాకర్ రూ. 5లక్షలు, శ్రీ కైవల్య రూ. 2లక్షలు, హరిజన అంజలి రూ. 2లక్షలు, గుడికాటి ఉదయ్ రూ. 2లక్షలు చెక్కులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద లేనటువంటి చికిత్స లన్నింటికి సైతం సిఎంఆర్ఎఫ్ క్రింద ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిఎం సహాయనిధి కింద చెక్కులను అందుకున్న వారు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీని ప్రజలే ఆదరిస్తారు..

**– మాజీ ఎంఎల్ఏ బుడ్డా**

**: తెలంగాణ ఎన్నికలే వైసిపికి నిదర్శనం**

**: స్వచ్ఛందంగా ప్రజలే పార్టీలో భారీ చేరికలు**



**ఆత్మకూరు డిసెంబర్3, ప్రభాతవార్త:**

రాబోయో ఎన్నికలకు తెలుగుదేశం పార్టీని ప్రజలే ఆదరిస్తారని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఖల్లావీదిలో వైసిపి పార్టీని వీడి 100 మైనార్టీ కుటుంబాలకు చెందిన కట్టల రఫీక్ ఆధ్వర్యంలో ఎంఎస్ రహిమాన్, జర్మన్ రహిమాన్, జలన్, ముర్తుజా, ఆకుల బషీర్, స్వీట్ జబివుల్లా, సయ్యద్ ఖాజా, గౌండ ఖాజాలు తెలుగుదేశం పార్టీలో భారీగ చేరికలు కొనసాగాయి. అనంతరం ఎబిఎం పాలెంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటి అనే కార్యక్రమంను ప్రారంభించి అక్కడ కొందరు యువకులు ఉత్స హంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయో ఎన్నికలకు తెలంగాణ ఎన్నికలే వైసిపి పార్టీకి ఓ గుణపాఠమని తెలియజేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగించడంతో ప్రజలు త్వరలోనే అధికార పార్టీ నేతలకు బుద్ధి చెబుతారని వివరించారు. దళిత వాడల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలకు విన్నవించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆదరిస్తున్నారని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసే విదంగా తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కలిముల్లా, పట్టణ అధ్యక్షులు వేణు, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు రవిప్రసాద్, కోయ హోటల్ మైనార్టీ నాయకులు మున్నా, దళితులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో వరుసగా ఐదిళ్లల్లో చోరీ...!

- ఐదిళ్లల్లో కలిపి రూ.3 లక్షలు నగదు, 22 తులాల బంగారం, 50 తులాల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లిన దుండగులు
- రూ.25 వేలు విలువచేసే సెల్‌ఫోన్ కూడా...
- పక్కపక్క కాలనీలైన తిరుమలనగర్, బాబాగార్డెన్‌లలో వరుస చోరీలు
- కర్నూలు నుంచి క్లూ టీంని పిలిపించి పరిశీలించిన పోలీసులు



**ఆదోనిటౌన్, డిసెంబర్03, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలో పక్కపక్కనే ఉన్న తిరుమలనగర్, బాబాగార్డెన్ కాలనీల్లోని ఐదు ఇళ ్లల్లో ఆదివారం తెల్లవారు జామున దొంగలు విరుచుకుపడ్డారు. వరుసగా ఐదిళ్లల్లో చోరీ జరిగింది. ఐదిళ్లల్లో కలిపి రూ.3 లక్షలు నగదు, 22 తులాల బంగారం, 50 తులాల వెండి ఆభరణాలు, రూ.25 వేలు విలువ చేసే ఒక సెల్‌ఫోన్‌ను దుండగులు దొంగలించారు. బాధితులు పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ శివరామిరెడ్డి ఈనెల 1వ తేదీన ఇంటికి తాళం వేసి బెంగళూరులో ఉన్న కుమార్తె ఇంటికి వెళ్లారు. ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టి రూ.86 వేలు నగదు, 10 తులాల బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు శివరామిరెడ్డి కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. అలాగే గోపాల్‌రెడ్డి, ఆయన ఇంటి పక్కనే విశ్వనాథ్‌శెట్టి కుటుంబాలు కలిసి గుంతకల్ లోని కసాపురం ఆంజనేయస్వామి దర్శనం కోసం శనివారం సాయంత్రం వెళ్లారు. ఆదివారం తెల్లవారు జామున గోపాల్‌రెడ్డి ఇంటిలోని బీరువా తాళాలను పగలగొట్టి రూ.50 వేలు నగదు, రెండు తులాల బంగారం, 50 తులాల వెండి ఆభరణాలు, విశ్వనాథ్‌శెట్టి ఇంట్లో రూ.4 వేలు నగదు మాత్రమే దుండగులు దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. అలాగే సీఆర్‌పీఎఫ్ ఉద్యోగి గురురాజా ఇంట్లో భార్య స్రవంతి ఆదోనిలోని అమ్మ ఇంటికి వెళ్లింది. ఆమె ఇంటి తాళాలు, బీరువా తాళాలను దుండగులు పగలగొట్టి రూ.60 వేలు నగదు, రూ.25 వేలు విలువచేసే ఒక సెల్‌ఫోన్‌ను దొంగలిం చారు. సాకరే పద్మావతి వారం రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుమార్తె ఇంటికెళ్లింది. ఆమె ఇంట్లో రూ.లక్ష నగదు, 10 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. గోపాల్‌రెడ్డి ఇంట్లో ఎవరూ లేకున్నా శబ్దాలు రావడంతో వెంటనే పక్కన ఉన్న ఓ ఇంటి యజమాని గోపాల్‌రెడ్డికి తెల్లవారు జామున 3 గంటలకు ఫోన్ చేశారు. ఒకసారి ఇంటి పక్కకు వెళ్లి చూడాలని కోరగా, ఆయన వెళ్లి చూడగా గమనించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. పక్కన ఇంటి వారు చోరీ జరిగిన ఇంటి యజమానులకు ఫోన్ ద్వారా తెలియజేయడంతో వారు అప్రమత్తమై ఇంటి వద్దకు వచ్చి చూశారు. వెంటనే బాధితులు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, క్లూస్ టీంను రప్పించి చర్యలు తీసుకుం టున్నట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

## ఆర్యవైశ్యులు అంటే కులం కాదు.. ఒక కుటుంబం..!

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 3, ప్రభాతవార్త:**

ఆర్యవైశ్యులు అంటే కులం కాదని ఒక కుటుంబమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఆదివారం నగర శివారులోని గాయత్రీ గోశాలలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం కార్తీకమాస భోజన మహోత్స వ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీజీ వెంకటేష్‌తో పాటు కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పాలొ ్గన్నారు. పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరిని ఒకచోట చుస్తుంటే చాల సంతోషంగా ఉందన్నారు. కార్తీకమాసంలో ఇలాంటి గొప్పకార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. దేశంలో ఆర్యవైశ్యులకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంద న్నారు. మనమంతా కలిసి ఉంటే ఎలాంటి కష్టాలు వచ్చినా పరిష్కరించుకోవచ్చున్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ ్యలు ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రమైన గోశాలలో కార్తీక వనభోజన కార్యక్రమం జరపడం గొప్పవిషయం అన్నారు. ప్రతిఒక్కరు తమ పిల్లల్ని గోసేవ చేసేలా ప్రొత్స హించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. లలితాపీఠం సుబ్బుస్వామి అధ్వర్యంలో శివపార్వతులకు సప్తహారతుల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ పెద్దలు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాలొ ్గన్నారు.

## మీ భవిషత్తు బాగుండాలంటే.. బాబు రావాలి

**– మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



**నంద్యాల, డిశంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి**

మీ, మనందరి భవిషత్తు బాగుండాలంటే బాబు మళ్లి రావాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు.. బాబు ష్యూర్టి భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా అదివారము రాత్రి దొర్నిపాడు మండలంలోని కొండాపురము గ్రామంలో అమె పర్యటించారు. ఈసందర్భముగా అమె ఇంటింటికి తిరుగుతు బాబు వస్తే యువతకు నిరుద్యోలకు, 18సంవత్స రాలు నిండి ప్రతిమహిళకు చేర్చే వివిద పథకాలను వివరిస్తు ముందుకు సాగారు.

## మిరప రైతులకు మిగిలింది.. కంట కన్నీరే..!

**కొత్తపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

మండలంలో ని రైతులకు మిరప పంట కన్నీరే మిగిలించింధని, ఆరుగాలం కష్టపడి సాగు చేసిన మిరప పంటకు తెగుళ్ళు సోకడంతో రైతు నష్టా ఊబిలో కొట్టుకుమిట్టాడుతున్నాడు. తెగుళ్ళతో మొక్క ఎదగగా కాపు రావడంలేదని ఆదివారం మండలంల పరిధిలోని ముసలిమడుగులో గోవిందరాజు అనే రైతు మూడు ఎకరాల్లో మిరప పంటను దున్నేశాడు. మిరప పంట సేద్యం పిచికారి మందులు ఎరువుల, కూలీల కోసం రూ. 3.50లు అప్పు చేసి పెట్టుబడులు పెట్టానని అయితే ఒక్క కాపు మాత్రమే వచ్చిందని వాటి ద్వారా రూ. 50వేలు వచ్చాయని ఇంక కొత్త కాపు వచ్చే సూచనలు లేనందున దున్ని వేస్తున్నాని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.



## దొరలపాలనకు ముగింపు పలికిన కాంగ్రెస్ - డీసీసీ అధ్యక్షులు



**కర్నూలు కలెక్టరేట్, డిసెంబర్3, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో దొరలపాలనకు కాంగ్రెస్ పార్టీ అంతం పలికిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. బాబురావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విజయోత్స వ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో దొరలపాలన ముగిసిందని తెలంగాణ రాష్ట్ర ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి తప్పిన కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు ఎప్పుడు నమ్మరని ఈ పది సంవత్స రాలపాటు కేసీఆర్ పాలనతో విసిగిపోయి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారని ఎన్నికల్లో ఓడించి కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపించారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర వహించిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఆఫీస్ ముందు బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లాలో ముఖ్యమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 18సం॥లు నిండిన ప్రతిఒక్కరు.. ఓటు హక్కు కలిగి ఉండాలి

**కర్నూలు రూరల్, డిసెంబరు 3, ప్రభాతవార్త**

18సం॥లు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని ఆర్డీఓ హరిప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా మండలంలోని మామిచాలపాడులో కేశవరెడ్డి స్కూల్ నందు పోలింగ్ కేంద్రంలో కొత్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, కర్నూలు రూరల్ తహశీల్దార్ శివరాముడులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైతే నివాసం ఉన్నారో ఆ నివాస స్థలానికి సంబంధించిన ఆధార్ కార్డు తీసుకుని 18సం॥లు నిండిన వారు కొత్త ఓటరు కార్డుకు దరఖాస్తు చేసుకుని ఓటు హక్కును పొందవచ్చున్నారు. ప్రతిఒక్కరు కచ్చితంగా ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు.



# నువ్వా..నేనా..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఇప్పటినుండే ఇద్దరు నేతలు ప్రతినిత్యం ప్రజల్లో ఉంటున్నారు. ప్రతిరోజు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఏదోఒక మండలంలో పర్యటనలు చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన గడప-గడపకు మన ప్రభుత్వం, వై ఏపి నీడ్ స జగన్ తదితర కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరాగాలని ప్రభుత్వం ఆదేశించింది. అందులో భాగంగా ఎంఎల్ఏ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తున్నారు. ఎంఎల్ఏతో పాటు టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి, యువనేత ప్రదీప్‌రెడ్డి ప్రతిఇనిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అదేవిధంగా టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డితో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, యువ నాయకులు దివాకర్‌రెడ్డిలు సైతం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పెద్దకడబూరులో పర్యటించిన ఎంఎల్ఏ నన్ను ఓడించడం తిక్కారెడ్డి తరంకాదంటూ ఘాటు విమర్శలు చేశారు. ఇందుకు కౌంటర్‌గా తిక్కారెడ్డి బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న తిక్కారెడ్డి ఎంఎల్ఏగా మూడుసార్లు గెలిచిన బాలనాగిరెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూపాలంటూ కోరారు. అదేవిధంగా ఒక్కసారి ఎంఎల్ఏగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటూ ప్రజలను వేడుకుంటున్నారు. ఏదిఏమైనా నియోజకవర్గంలో రాజకీయ వేడి ప్రారంభమైనట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఈ ఇద్దరి నేతల మధ్య హోరాహోరీ పోరు తప్పదంటూ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ఇద్దరి నేతల రాజకీయ భవిష్యత్ నియోజకవర్గ ప్రజల చేతుల్లో ఉందనేది జగమెరిగిన సత్యం.

## ఏఐకెఎస్ ఆల్ఇండియా రైతు కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

**ఆలూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త**

డిసెంబరు 15,16,17వ తేదీల్లో జరిగే ఏఐకెఎస్ ఆల్ ఇండియా రైతు కౌన్సిల్ సమావేశాలను, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించకుండ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక రేట్లకు పెంచి నడ్డివిరుస్తూ, వాతావరణ మార్పులతో పంటలు పండక, వచ్చిన కాస్తో, కూస్తో పంటకు గిట్టుబాటు ధరలు లేక, బోరులకు మీటర్లు బిగిస్తున్నా ప్రభుత్వాల గుదిబండను రైతు మీదవేసి నాశనం చేస్తున్న ప్రభుత్వాలకు పోరాటాలతోనే సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న, సిఐటియు నాయకులు కెపి నారాయణస్వామి, షాకీర్, క్రిష్ణ, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు

**కర్నూలు విద్య, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పిఆర్సీ బకాయిలు డిఏ బకాయిలను తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఆదివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్ధన్ అధ్యక్షతన ముఖ్యనాయకులు సమావేశం జరిగింది. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు గోకారి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా పాదయాత్రలో సిపిఎస్‌ను రద్దుచేస్తామని ఇచ్చిన హామి నెరవేర్చలేదన్నారు. మేం అధికారంలోకి వస్తే ఎటువంటి పెండింగ్ బకాయిలు ఉంచమని చెప్పి నేడు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి పిఆర్సీ బకాయిలు సుమారు 30 వేల కోట్లు ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల వ్యతిరేక విధానాలు అవలంభించిన తెలంగాణ రాష్ట్ర పరిస్థితి ఈప్రభుత్వానికి పడుతుందని జోష్యం చెప్పారు. ప్రాధమిక విద్యను నిర్వీర్యం చేసే జిఓ నం.117ను వెంటనే రద్దుచేయాలని నిత్యావసర ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలు రూపొందించి వారికి వెంటనే పదోన్నతులను బదిలీలను చెపట్టాలన్నారు. కారుణ్య నియామకాలను వెంటనే చెపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ముదాసిర్ అహమ్మద్, సుధాకర్ గౌడ్, మహమ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

**తుగ్గలి, డిసెంబరు 3, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాతన గ్రామంలో అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని బిఎల్ఓలు చేపట్టారు. అయితే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, తుగ్గలి తహశీల్దార్ రవితో కలిసి పర్యవేక్షించారు. అలాగే బిఎల్ఓ ద్వారా ఓటరు సరళిని ఆర్డీఓ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, విఆర్ఓ నాగేంద్ర, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వకపోతే తెలంగాణ ఫలితాలే రిపీట్

**పెద్దకడబూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**



ఏపిలో సర్పంచ్‌ల పరిస్థితి వాలంటీర్లకు తక్కువ, వార్డు మెంబర్లకు ఎక్కువ అన్న రీతిలో ఉందని ఇప్పటికైనా సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వకపోతే తెలంగాణ ఫలితాలే ఏపిలో రిపీట్ ఆవుతాయని పెద్దకడబూరు వైసిపి సర్పంచ్ రామాంజినేయులు అన్నారు. ఆదివారం తెలంగాణ ఫలితాలపై మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నో పథకాలు అమలు చేసినా సర్పంచ్‌లను అణగదొక్కినందుకే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడి ప్రజలు కెసిఆర్‌ను ఓడించి కాంగ్రెస్‌కు పట్టంకట్టారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌ల పరిస్థితి చాలా ఘోరంగా ఉందని సర్పంచ్‌లకు గౌరవం ఇచ్చి వారికి నిధులు ఇచ్చినప్పుడే ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తామన్నారు. అలా కాకుండా ఏదోచేశామని సెల్ఫ్‌డబ్బా కొట్టుకునే రోజులు పోయాయన్నారు. కొట్లాడి తెలంగాణ తెచ్చిన కెసిఆర్‌కే ఓటమి తప్పలేదని గ్రామాల్లో ఏమీచేయకుండా ఎన్నికలకు పోతే అలాంటి పరిస్థితే ఎదురవుతుందనన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరచి పంచాయతీరాజ్ వ్యవస్థను బ్రతికించి గ్రామాలకు ప్రథమ పౌరులైన సర్పంచ్‌లకు కావాలి స న నిధులు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఇలాచేస్తే రాబోయే ఎన్నికల్లో మరోమారు గెలుస్తామన్నారు.

## తిక్కారెడ్డిని ఎంఎల్ఏగా గెలిపించుకుందాం

– తిక్కారెడ్డి గెలుపుకు నేనుకూడా ప్రచారం చేస్తా : టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి



**మంత్రాలయం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డిని ఎంఎల్ఏగా గెలిపించుకుందామని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అబోడే హోటల్‌లో ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంఛార్జ్‌ల సమావేశంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో తిక్కారెడ్డి గెలుపుకు నేనుకూడా ప్రచారం చేస్తా అన్నారు. ఇప్పటికే బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో సుమరు 38 వేల కుటుంబాలను కలిసినట్లు తెలిపారు. ఇంకా కష్టపడి పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుపరిపాలన కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రతిఒక్కరూ ఖండించినట్లు వెల్లడించారు. కొంతమంది నాయకులు పార్టీ కార్యాలయం చుట్టూ తిరిగినా, డబ్బులు ఇస్తే టికెట్ వస్తుంది అనుకోవడం పొరపాటన్నారు. ప్రజలకోసం పోరాడే వ్యక్తికే పార్టీ టికెట్ ఇస్తుందన్నారు. మంత్రాలయంలో టికెట్ విషయంలో ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. తిక్కారెడ్డే ఎంఎల్ఏ అభ్యర్థిగా ఉంటారన్నారు. తిక్కారెడ్డిని అసెంబ్లీకి పంపే బాధ్యతను మనం తీసుకోవాలన్నారు. ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి పని అయిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, బసలదొడ్డి ఈరన్న, జ్ఞానేష్, చావడి వెంకటేష్, ఎల్లారెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో హుళక్కి పూజ

**చాగలమర్రి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**



స్థానిక పాతబస్టాండ్ సమీపంలో వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వాములు ఆదివారం హుళక్కి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవాలయంలో ఉన్న ఏకశిల పదునెత్తంబడి మెట్ల పై ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప దేవాలయంలో భజనలు నిర్వహించి యజ్ఞం నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులందరికి గురుస్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**మహానంది, డిసెంబరు 3, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో ఆదివారం చిన్నారుల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది ఆలయ ప్రాంగణంలోని కళాక్షేత్రం నందు కూచిపూడి నృత్య ప్రదర్శన చిన్నారులు నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన లాస్య ఫైన్ ఆర్ట్స్ అకాడమికి చెందిన నృత్యబృందం మహానంది క్షేత్రంలో ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమం అనంతరం నృత్యప్రదర్శన చేసిన చిన్నారులకు మెమొంటోలు బహుకరించారు.

## క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్

; వైసీపీ యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి



**కౌతాళంరూరల్, డిసెంబర్03, ప్రభాతవార్త;** క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని వైసీపీ యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్‌రెడ్డి సహకారంతో అంబేడ్కర్ యూత్‌కి క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే యువతను తాము ప్రోత్సహిస్తామన్నారు. తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. క్రీడల్లో రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు.

## హొళగుందలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**హొళగుంద, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ విజయానికి కృషిగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా ఆద్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని తెలంగాణ ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హరిజన పరసప్ప, నాగేశ్వరరావు, నబీసాబ్, సిద్దమల్ల, రాజా, జఫుల్లా, పీరాసాబ్, జాఇద్, బోయ మల్లయ్య, బోయ సిద్దమల్ల, బోయ నాగప్ప, బోయ రామదాసు, హసదుల్లా, ఇమ్రాన్, జాకీర్, పజిల్ తదితరులు పాల్గొన్నారు.

## 32పశువులకు ప్రాణహాని లేకుండ చికిత్స

**దేవనకొండ, డిసెంబరు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బేతపల్లి గ్రామంలో శనివారం రాత్రి 40ఆవులు ఆముదం పొలంలో మేసి పాయిజనింగ్ అవ్వడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే మండలం నుంచి మా టీంతో వెళ్లి అన్ని పశువులకు ట్రీట్మెంట్ చేసి రావడం జరిగిందని అందులో 8పశువులు మృత్యువాత పడ్డాయని 32పశువులకు ప్రాణహాని లేకుండ చికిత్స అందించినట్లు పశువైద్యులు(విఏఎస్) డాక్టర్ ఎన్‌జి వెంకటేష్ తెలిపారు. ఈ అత్యవసర పరిస్థితిలో డా.ఎన్‌జి వెంకటేష్‌తో పాటు జెవిఓ శివనారాయణరెడ్డి, విఏ హనుమన్న, విఏ విజయ్, ఏహెచ్ఏ అమృతరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంను సాగనంపుదాం-తెదేపా

**వెల్దుర్తి, డిసెంబర్3, ప్రభాతవార్త :**



వైకాపా ప్రభుత్వాన్ని అందరు కలిసి సాగనంపుదామని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పోలీస్‌స్టేషన్, కొత్తబస్టాండ్ పరిసరాల్లో గల దుకాణాల వద్ద బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలను ప్రజలకు వారు వివరించారు. ఇంకా కొన్ని నెలలు ఓపిక పట్టాలని తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. నారా చంద్రబాబునాయుడు, నారాలోకేష్ నాయకత్వాన్ని బలపరచుకుందామన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో కెఇ శ్యాంబాబుకు మీ మద్దతు తెలపాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, నాయకులు వీరభద్రుడు, బజారు, మెకానిక్ నారాయణగౌడ్, చిన్నగోపాల్‌గౌడ్, రాఘవేంద్రగౌడ్, సూరి, జనసేన బాబ్జి, రాంబాబు, మహేష్, ప్రసాద్, మోష, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీలో చేరికలు

**ఆళ్లగడ్డ, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ జనసేన పార్టీ తాలూక నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సమక్షంలో రుద్రవరంకు చెందిన పలువురు నాయకులు ఆదివారం పార్టీలో చేరారు. ఈసందరభంగా మోల్కా శ్రీనివాసులు, మోల్కా నాగేంద్ర, గండికోట గురుస్వామి, మేకల శ్రీనివాసులు, మోల్కా మహేష్, కె నరసింహా, రామయ్య, బి ప్రసాద్, బోయ నాగరాజు, చిన్నరాముదులతో పాటు సుమారు వంద కుటుంబాల ప్రతినిధులు పార్టీలో చేరి జనసేన పార్టీకి అకర్శితులై చేరామని వారు తెలిపారు ఈకార్యక్రమంలో జనసేపార్టీ నాయకులు ఇరిగెల సూర్యనారయణరెడ్డి, ఇరిగెల విశ్వనాథ్‌రెడ్డి, జున్ను ప్రసాద్‌రెడ్డి, వీరయ్య, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్‌పై ఫిర్యాదు

**తుగ్గలి, డిసెంబరు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సురేష్‌పై చర్యలు తీసుకోవాలని ఇండ్ల సుశీలమ్మ ఫిర్యాదు చేయడం జరిగిందని తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఇండ్ల సుశీలమ్మ తమ పొలంలో పండిన టమోటా పంటను కోసి పత్తికొండ మార్కెట్‌యార్డుకు ఆటోడ్రైవర్ సురేష్‌కు గల ఏపి 39యు5419 ఆటో వాహనం నందు తన కుమారుడు ప్రతాప్, తన స్నేహితుడు ప్రవీణ్‌తో కలిసి పంపడం జరిగిందని తెలిపారు. అయితే నిన్నటి దినం సాయంత్రం పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు దించి ఇంటికి తిరిగి వస్తున్న సమయాన ఎద్దులదొడ్డి పెండేకల్ మార్గాన మధ్యన నెత్తి రంగమ్మ పొలం వద్ద ఆటో డ్రైవర్ సురేష్ తన ఆటోను అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఆటోను అదుపుచేయలేక రోడ్డుపక్కన ఉన్న గుంతలో ఆటో బోల్తా పడవేశారని ఈ ప్రమాదంలో తన కుమారుడు ప్రతాప్‌కు నడుము, కాళ్లు, చేతులకు తీ వ్ర గాయాలు కావడంతో గాయపడిన ప్రతాప్‌ను మరొక ఆటోలో పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లడం జరిగిందని అయితే అతని పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం 108వాహనం ద్వారా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోగ మార్గమధ్యలో తన కుమారుడు చనిపోయారంటూ అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో ఆటోను అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి తన కుమారుడి మరణానికి కారణమైన సురేష్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## విరాట్ హిందుస్థాన్ సంఘం ఆద్వర్యంలో వనభోజనం

**ఆదోని, డిసెంబరు 3, ప్రభాతవార్త**

హిందూ ఐక్యత కోసం కుల, మత బేధాలకు అతీతంగా హిందూ కార్తీక వనభోజన కార్యక్రమం ఆదివారం స్థానిక బావసార కళ్యాణ మండపం నందు జరిగింది. యోగి ప్రయాగనంద స్వామీజీ, అమృతానందమయ ప్రవచనం ఇచ్చారు. ఈ సందర్భంగా విరాట్ హిందుస్థాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ దేవాలయ, హిందూ పరిరక్షణ కోసం 15వేల సభ్యత్వం చేయబోతున్నామని వారు తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ముఖ్యమైన వ్యక్తులు దాదాపు 500మంది వచ్చారన్నారు. విరాట్ హిందూ సంఘం ఆద్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టి విజయాలు సాధించామని హిందువులకు, హిందూ దేవాలయాలకు కానీ ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు బుగ్గన రమేష్, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రకాష్ జైన్, విట్టారమేష్, మలేకర్ శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త మనోహర్, అడ్వకేట్ లోకేష్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ ఆచారి, సంఘం సభ్యులు నాగరాజు, నరసప్ప, వీరేష్, కట్టెగర్ అశోక్, ఉత్తేజ్ మీనాక్షినాయుడు మోహన్‌సాయి, వెంకటేష్ తదితరులున్నారు.

## తెలంగాణలో రేవంత్‌రెడ్డి విజయం పట్ల హర్షం

– కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు



**కౌతాళంరూరల్, డిసెంబర్03, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బరిలో రేవంత్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల కౌతాళంలో ఆదివారం రేవంత్‌రెడ్డి అభిమానులు అరీఫ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తెలలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల కేకును కట్ చేసి బాణసంచా పేల్చారు. ఆర్టీసీ బస్టాండు ఆవరణలో అభిమానులు సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా అరీఫ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు అభినందనలు తలెఇఇపారు. 119 అసెంబ్లీ స్థానాల్లో 67 స్థానాలు కాంగ్రెస్ కైవశం చేసుకుందన్నారు. రేవంత్‌రెడ్డి మొదగా జెడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచి 2019లో కొడంగల్‌లో ఓడిపోయినా మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేసి గెలుపొంది చూపించారన్నారు. మళ్లీ ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో కూడా రేవంత్‌రెడ్డి మంచి పరిపాలన అందించాలని కోరారు. వారి అభిమానం వెంట ఎల్లప్పుడూ మేము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అభిమానులు, నాయకులు నరసింమస్వామి, సీనియర్ నాయకులు నీలకంఠరెడ్డి, మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, రామంజి, అద్దాల శ్రీరామ్, ఉమేష్, ముక్తార్, మహ్మద్ దానిఫ్, వలీ, అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**పెద్దకడబూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకొని అధికారంలోకి రావడం పట్ల మండల కేంద్రమైన పెద్దకడబూరులో కాంగ్రెస్ నాయకులు ఆదివారం బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. మండల నాయకులు ఆనంద్‌రాజు, జగదప్ప లక్ష్మణ్ణ, లాజరు, బొగ్గుల చిన్నప్ప, ఆంజినేయ తదితరులు కాంగ్రెస్ జెండాలతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ ఆవరణలో సంబరాలు జరిపారు. భవిష్యత్‌లో ఏపిలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికార ం చేపడుతుందని, రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే కార్యకర్తలు, నాయకుల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు

**దేవనకొండ, డిసెంబరు 3, ప్రభాతవార్త :**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం పట్ల ఆదివారంమండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు మాట్లాడుతూ దేశంలో ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల ప్రభావం దేశం మొత్తం మీద పడనున్నాయని కాంగ్రెస్ దేశానికి నిత్యసంజీవని అయ్యిందని త్వరలోనే అధికారం చేపడుతుందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు భవిష్యత్తులో ఆలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకు దిశానిర్దేశం అయ్యాయన్నారు. సోనియా, రాహుల్ ఆశీస్సులతో, ప్రియాంక నేతృత్వంలో ఆలూరు గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మండల కార్యదర్శి పరమేష్, సీనియర్ నాయకులు కాసీం, దస్తగిరి, వెంకప్ప, వెంకటేష్, రాజు, పరమేష్, ఉపి, రవి, సోము, సింహం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసికోల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు

– రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు

**ఆదోనిలీగల్, డిసెంబర్03, ప్రభాతవార్త;**



విద్యార్థుల్లో మానసిక ఉలాల్స ఆన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతో అవసరమని ఆదోని కతోలిక మండిగిరి చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ డీన్ కోల విజయరాజు అన్నారు. క్రిస్టమస్ పండగను పురస్కరించుకొని ఆదివారం చర్చి మైదానంలో పిల్లలకు వివిధ రకాల క్రీడలు(ఆటల పోటీలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ క్రీస్తు జననానికి నిదర్శనమన్నారు. నిరీక్షణ కలిగియుండి ప్రార్థన శక్తిని ప్రతిఒక్కరూ కలిగి ఉండాలన్నారు. క్రీడల ద్వారా మనుషుల్లో మానసిక ఉల్లాసంతో పాటు ప్రశాంతత లభిస్తుందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి సపోజ్ క్రిస్మస్ వేడుకల్లో బహుమతులు అందజేస్తామన్నారు. ప్రపంచ మానవాళికి క్రిస్టమస్ ఒక శుభ పరిణామమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ పాఠశాల సిస్టర్లు, కతోలిక క్రైస్తవులు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పట్టం కట్టిన తెలంగాణ ప్రజలు

**ఆదోని రూరల్, డిసెంబరు 3, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్‌కు 2023ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బి నీలకంఠప్ప అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేసినందుకు కార్యకర్తలు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక భీమాస్ సర్కిల్ నందు బాణా సంచా పేల్చి అక్కడ ప్రజలనుద్దేశించి కార్యకర్తలు మాట్లాడుతూ దేశంలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ విజయానికి నాంది పలికిందన్నారు. అలాగే 2024ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్‌గాంధీ ప్రధాని అవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు, ఆదోని యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దేవిశెట్టి వీరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సాయినాథ్, శ్రీనిత్, ఐఎన్‌టియుసి జయరాం, మద్దిలేటి, రామన్న యాదవ్, నిషా రామాద్, మాణిక్య రాజు, గోవిందు, మోహన్‌రెడ్డి, నరసింహులు, రాము తదితరులున్నారు.

## వికలాంగులను చిన్నచూపు చూడరాదు

**ఆదోనిలీగల్, డిసెంబర్03, ప్రభాతవార్త;**




వికలాంగులను చిన్నచూపు చూడరాదని, వారి పట్ల స్నేహభావంతో మెలగాలని ఆదోని బార్ అసోసియేషన్ ప్యానల్ అడ్వకేట్స్ సి.ఆనంద్, ఎం.వి.లోకేష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర న్యాయసేవాధిఆర సంస్థ వారి ఆదేశాల మేరకు మండల న్యాయసేవాధికార సంస్థ వారు ప్యానల్ అడ్వకేట్స్ తో కలిసి ఆదోని రెండో అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. వికలాంగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులు అన్ని రంగాల్లో నేడు రాణిస్తున్నారన్నారు. వారికి చేతనైనంత సాయం అందించి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్యానల్ అడ్వకేట్ స ఎం.విశ్వనాథ్, సీనియర్ న్యాయవాది హెచ్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాలమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, డిసెంబరు 3, ప్రభాతవార్త :**



మండలంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం మూడవ ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు జయమల్లప్పస్వామి, మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం

**ఆదోనిలీగల్, డిసెంబర్03, ప్రభాతవార్త;**



తెలంగాణ ఎన్నికల్లో భారీ ఎత్తున ఘన విజయం సాధించిన సందర్భంగా ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టిరరకాష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ చైర్మన్ ఎంఎండీ నూర్ ఆధ్వర్యంలో ఆదోనిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి వద్ద చేరుకుని టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం చంద్రశేఖరరావును తెలంగాణ ప్రజలు ఇంటికి సాగనంపారని చెప్పారు. గత పది సంవత్సరాల నుంచి ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్‌లు లేక, వచ్చిన నోటిఫికేషన్‌లలో పేపర్ లీకేజీల వల్ల నిరుద్యోగుల జీవితాలు అధోగతి పాలయ్యాయన్నారు. అక్కడి యువకులు, నిరుద్యోగులు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి కాంగ్రెస్ తెలంగాణ చీఫ్ రేవంత్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు - బీసీ ఇందిరారెడ్డి

**- బనగానపల్లెలో మూడవ రోజు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్3, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో అనేక చోట్ల అరాచకాలు,దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని దీంతో ప్రజలు విసుగుచెంది వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తేదేపా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థ్రోయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని స్థానిక బీసీ కాలనీలో గల 1వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా వారు ఇంటింటికి తిరుగుతూ ఇటీవలే తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాలతో ఉన్నా మినిమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేసి వాటి ప్రయోజనాలు వివరించారు.అదే విధంగా టీడీపీ అధికారం చేపడితే సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా పాలనలో రాష్ట్రంలో అన్ని చోట్ల అరాచకాలు, అ క్రమాలతో పాటు దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని దీంతో ప్రజలందరూ విసుగు చెంది ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్దంగా ఉన్నారని ఆమె అన్నారు.అదే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేకమైన హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామీలను విస్మరించారని ఆమె ఆరోపించారు.అదే విధంగా ఈ వైకాపా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు నిబంధనలు పెట్టడంతో అందరికి సంక్షేమ పథకాలు అందడంలేదని ఆమె అన్నారు.అదే విధంగా ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్‌చార్జీలు,ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్, డిజిల్,వంటగ్యాస్ ధరలతోపాటు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశన్నంటడంతో పేద ప్రజలు వాటిని కొనలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరన్నారు.అదే విధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పి కేవలం మద్యం అమ్మకాలను ఫైవ్,త్రీస్టార్ హోటళ్లకు పరిమితం చేస్తామని చెప్పి అధికారం చేపట్టిన తరువాత మద్యం దుకాణాలను పెంచుకుంటూ పోవడం చాలా దారుణమన్నారు. అలాగే గతంలో దొరికే మద్యంబ్రాండ్లను పూర్తిగా మార్చేసి ఈ వైకాపా ప్రభుత్వంలో నాసిరకం జేబ్రాండ్లను తీసుకురావడం జరిగిందని వాటిని సేవించిన ప్రజలు తీవ్ర అస్వస్థతోపాటు అనారోగ్యాలకు గురవ్వడం జరుగుతుందని కొన్నిచోట్ల చాలా మంది మరణించడం కూడా జరిగిందని ఆమె మండిపడ్డారు.అదే విధంగా వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో వారు ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్దంగా ఉన్నారని తెలియజేశారు.తేదేపా అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ముఖ్యంగా నిరుద్యోగులకు, రైతులకు,మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.కావున 2024 ఎన్నికల్లో తేదేపాకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిని చేసుకోవడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ ఇందిరారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,బీసీ కాలనీ ఎంపిటిసి షబ్బీర్,టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ,2వ వార్డు మెంబర్ లాయర్ నాగేంద్రారెడ్డి,ఖాదర్,వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్,టిప్‌టాప్ కలాం,అహమ్మద్ హుస్సేన్, ఎస్టీసెల్ కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో కాంగ్రెస్,సిపిఐ సంబరాలు



**కోడుమూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం జరిగిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్,సిపిఐ పార్టీలు విజయం సాధించడంతో కోడుమూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు బాణ సంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు తేనేశ్వరరెడ్డి,తిమ్మారెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల నుంచి ముఖ్యమంత్రి కెసిఆర్ అవలంభించిన విధానులను నేడు జరిగిన ఎన్నికల ఫలితాల్లో ప్రజలు వ్యతిరేకంగా తీర్పు నిచ్చారన్నారు. ఇదే తీర్పును త్వరల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు. ఈ వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సలీంభాష,రాఘవేంద్ర,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణలో భారీ మెజార్టీతో సిపిఐ గెలుపు :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో సిపిఐ పార్టీ అభ్యర్థి కూనం సాంబశివరావు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ గెలుపు సందర్భంగా కోడుమూరులో సిపిఐ పార్టీ సంబరాలు జరుపుకుంది. స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర సిపిఐ పార్టీ శ్రేణులు బాణ సంచాపేల్చి సంబరాలు జరుపుకుంది.ఈ వేడుకల్లో ఎఐటియుసి నాయకులు జీపు రాముడు,మధు,బజారి, సుంకన్న, ఏడుకొండలు, గిడ్డయ్య,చిన్నరాముడు,చంద్ర,నాగేష్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును పరిశీలించిన సిబిఎన్ ఆర్మీ

**హొళగుంద,డిసెంబరు 3,ప్రభాతవార్త**

ఆలూరు తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన హొళగుందలో ఆదివారం పోలింగ్ బూత్ 38నందు సిబిఎన్ ఆర్మీ మోహిన్ తహశీల్దార్ హుసేన్‌సాహెబ్,ఆర్ఐ దినోజ్ రాజశేఖర్‌లతో కలిసి ఓటరు నమోదును పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 18సం॥లు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధమని కావున ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. తప్పులు లేకుండా అవకతవకలు లేని ఓటరు జాబితాను రూపొందించాలని తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఆర్ఐ దినోజ్ రాజశేఖర్‌లు కోరారు.

## ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**నందికొట్కూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** మున్సిపాల్టి మెప్మా ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురష్కారించుకొని ర్యాలీ నిర్వహించారు. పాల్గొన్న వారికి పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ సంధర్భంగా మెప్మా అధికారి టి.శాంతకుమారి మాట్లాడుతు మనిషి అవిటి తనం మనసులోని ధైర్యానికి విజయానికి ఆటంకం కాదని, మనసు మంచిగా ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతులైన స్త్రీ,పురుష వివిధ రకాల వికలాంగును పొదుపు సంఘాలలో చేర్చి వారిని ఆర్థికపరంగా బలోపితం చేయడానికి మెప్మా సిబ్బంది అండగా ఉంటుందన్నారు. అలాగే టైలరింగ్, కంప్యూటర్లలో శిక్షణ పొంది జీవనోపాధి పొందాలని అందరికి మెప్మా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బిస్మిల్లా విభిన్న ప్రతిభావంతుల సంఘానికి రూ.3లక్షల, స్వయం కృషి విభిన్న ప్రతిభావంతుల సంఘానికి రూ.4లక్షల చెక్కులను ఎస్‌బిఐ, కెనరా బ్యాంక్ వారు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఓలు అర్చన, వినయ్, లాక్షిదేవి, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు, టి.ఎల్ఎఫ్ ఆర్పీలు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మధుసూదన్‌ను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఆస్పరి,డిసెంబరు 3,ప్రభాతవార్త :** ప్రోటోకాల్ విస్మరించి ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌ను అవమానించిన సంబంధిత రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని తంగరడోన మాజీ ఎంపిటిసి సభ్యురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం ఆదోని రెవెన్యూ కార్యాలయంలో ఇనామ్,అసైన్‌మెంట్ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మధుసూదన్‌కు సమాచారం పంపకపోవడం ఈ కార్యక్రమానికి వేసిన అధికార ఫ్లెక్సీలో ఎమ్మెల్సీ ఫోటోను వేయకపోవడం శోచనీయమన్నారు. సమాచారం లేకపోయినా ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపుతో కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్సీ మధుసూదన్‌ను అధికారుల చర్యలను తప్పుపట్టి బహిష్కరించేందుకు ప్రయత్నించారు. తమకు రెండు పర్యాయాలు ఇలా జరిగిందని ఎమ్మెల్సీ చెబుతున్నా అధికారులు ఎమ్మెల్సీ మధుసుదన్‌కు జరిగిన తప్పిదానికి సారీ కూడా చెప్పకపోవడం భాదాకరమన్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్య బలహీన వర్గాల ప్రజల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ప్రజలే ఆలోచించాలన్నారు. ఎమ్మెల్సీ మధుసుదన్‌ను పదేపదే అవమాన పరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జనసైనికుడికి రూ.5వేలు ఆర్థిక సహాయం



**బేతంచెర్ల,డిసెంబర్3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోర్లగుట్ల గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త ఎస్.శ్రీనివాసులుకు మండల జనసేన నాయకులు ఆదివారం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.శ్రీనివాసులు గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో బేతంచెర్ల మండల జనసేన-టీడీపీ పార్టీల సమన్వయ కమిటీ మెంబర్ శ్రీకంటి మధు,మండల నాయకులు ఆవుల రాజశేఖర్,కొత్తపల్లి మధు,సుధాకర్,డిఎల్ఎన్ శాస్త్రి,తిరుమలేష్,పోలా మధు,నిరీక్షణ్ తదితరులు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.అలాగే అతని యోగక్షేమాలు తెలుసుకుని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తాము తోడుగా ఉంటామని భరోసా కల్పించినట్లు తెలిపారు.

## దొంగ ఓట్లు తొలగించాలంటూ వినతి



**గడివేముల, డిసెంబర్03, ప్రభాతవార్త;** మండలంలోని బూజునూరు, గ్రంధివేముల గ్రామాల ఓటరు జాబితాలో బోగస్ ఓటర్లతో నిండిపోయిందని మండల టీడీపీ నాయకులు పంట రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో అక్రమంగా ఓట్లు పొందిన స్థానికేతరులు, మరణించిన వారు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తుల వివరాల్ని తయారు చేసి తొలగించాలని తహసీల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ముందుగా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లతో కలిసి అక్రమ ఓట్లపై సంబంధిత బీఎల్‌వోలకు సమాచారం అందించారు. ఇప్పటికైనా సదరు ఓట్లను తొలగించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ బూత్ ఇన్‌చార్జి చంద్రహాసరెడ్డి, ఐటీడీపీ ప్రతినిధి జంగిటి మల్లికార్జున, హుసేని తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ హానరరీ వైల్డ్‌లైఫ్ వార్డెన్‌గా పువాడి బాస్కర్



**వెలుగోడు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు అయిన పువాడి బాస్కర్ అటవీశాఖ హానరరీ వైల్డ్‌లైఫ్ వార్డెన్‌గా నియమితులయ్యారు. ఈ సంధర్భంగా ఆదివారం వెలుగోడు, బండి ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పువాడి బాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. వైల్డ్‌లైఫ్ చైర్మనగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్,జగన్‌మోహాన్‌రెడ్డికి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి.లాలం రమేష్‌గుప్తా,లాలం రామక్రిష్ణయ్య, శివ మల్లికాఆర్జున, జూటూరు నాగపుల్లయ్య, లక్ష్మినారాయణ,మధుసూధనగుప్తా, లింగాపురం జనార్ధన్, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు



**చాగలమర్రి,డిసెంబర్3,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయి తెలుగుదేశం పార్టీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని టీడీపీ మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి తెలిపారు.మండలంలోని మల్లివేముల గ్రామంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి ఆ గ్రామ నాయకుడు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.అలాగే వారు ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రి,శేఖర్‌రెడ్డి,ప్రమోద్, గోపాల్,రమేష్,పుల్లయ్య,కన్నా తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఓ అజెండాతో ముందుకు పోవాలి




**నందికొట్కూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** యాదవులు సామాజికంగా ఆర్థికంగా, విద్యాపరంగా రాజకీయంగా ఎదగాలంటే ఓ అజెండా జెండాతో ముందుకు పోవాలని యాదవ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు బాస్కర్‌యాదవ్ ఆధ్వర్యంలో యాదవ వనభోజన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ముందుగా టిటిడి కళ్యాణ మండపం వద్ద మహిళలు ఉసిరి చెట్టుకు పూజలు చేసి అక్కడి నుండి ఊరేగింపుగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపంలో జ్యోతి ప్రజ్వలన శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయిన బిజినవేముల సర్పంచ్ జి.రవియాదవ్, నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జె.లక్ష్మినరసింహ్మాయాదవ్, ఆత్మకూరు మార్కెట్‌యార్డు సర్పంచ్ బాలస్వామి, కడియం వేంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతు యాదవ సంఘం ప్రతి గ్రామంలో కమ్యూనిటి భవనం ఏర్పాటు చేసుకోవాలని, యాదవ సంఘం నాయకులు ప్రధమంగా విద్యపై దృష్టి సారించాలని, పేద విద్యార్థులను గుర్తించి వారి చదువుల కొరకు ఒక ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. నంద్యాల జిల్లాలో దాదాపు రెండు లక్షల వరకు యాదవుల ఓట్లు ఉన్నాయని అయిన మనం రాజకీయంగా ముందుకు పోలేక పోతున్నామని అందరు ఐకమత్యంగా ఉంటే దేనినైన సాధించవచ్చునని వారు తెలిపారు. అలాగే గొర్రెలు మేపుకునేందుకు ప్రభుత్వం అయిదు ఎకరాల భూమిని ఇవ్వాలని వారికి ప్రమాద ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభాకర్‌యాదవ్,శ్రీరాములు యాదవ్, రఘురాముడు, నందికొట్కూరు యాదవ సంఘం నాయకులు శెట్టిమాన్ మధుయాదవ్, జాల రాంమోహాన్ యాదవ్, బొల్లవరం ఉపసర్పంచ్ సురేష్‌యాదవ్, శంకర్‌యాదవ్, వై.డి.ఆర్.స్వామి, కృష్ణుడు యాదవ్, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిధులేమో.. కేంద్ర ప్రభుత్వానివి.. పేరేమో.. రాష్ట్ర ప్రభుత్వానిది..!

**- కోడుమూరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్**



**కర్నూలు రూరల్,డిసెంబరు 3,ప్రభాతవార్త :** నిధులేమో..కేంద్ర ప్రభుత్వానివి..పేరేమో..రాష్ట్ర ప్రభుత్వానిదని..కోడుమూరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న (ఆర్‌బికె) రైతుభరోసా కేంద్రాలు,ఆయుష్మాన్ భారత్,హెల్త్ వెల్నెస్ సెంటర్లు,భవనాలకు నిధులు పూర్తిగా కేంద్రప్రభుత్వం ఇస్తుందని అయితే ఏపి సిఎం జగన్ భవనాల పేరును మార్పిడి చేసి వైఎస్సార్ విలేజ్ క్లినిక్ అని పేరు పెట్టారని మండిపడ్డారు. కేంద్రం నిధులతో నెలకొల్పబడిన ఆ భవనాలపై సిఎం జగన్ ఫోటో,ఆయన పార్టీ జెండా కలర్ ప్రతిబింబించేలా ఆ భవనాలకు రంగులు కూడా వేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. ఈ భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం పార్టీ రంగులను తీసివేసి ఈ కార్యాలయంలో ప్రధాని మోడీ ఫోటో నెలకొల్పకపోతే పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి మోర్చ మండల అధ్యక్షుడు బాలచంద్,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు శివ నాయుడు,నాయకులు సద్దల మధుకిషోర్,సుధాకర్‌రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సామాగ్రి దగ్ధం

**దేవనకొండ,డిసెంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరిముక్కల గ్రామానికి చెందిన కుక్కల నరసన్న ఇంటికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రావడంతో ఇంటిలో ఉన్న సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులతో పాటు టివిలు,ఫ్యాన్లుతో పాటు మొత్తం సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. సుమారుగా రూ.80వేల వరకు నష్టం వాటిల్లినట్లు భాదితుడు తెలిపారు. ఈ విషయం తెలుసుకుని జడ్‌పిటిసి కిట్టు,వైసిపి సీనియర్ నాయకులు అలారుదిన్నె ప్రభాకర్‌రెడ్డి,అలారుదిన్నె సర్పంచ్ పెద్దమల్లయ్య కుమారుడు మల్లయ్యలు భాదితుడిని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు.

## చికిత్స పొందుతూ బాలుడు మృతి



**మంత్రాలయం,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని సుంకేశ్వరి గ్రామానికి చెందిన ఓ బాలుడు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు సుంకేశ్వరి గ్రామానికి చెందిన పూజారి నరసప్ప తన కుమారుడు నరసింహులు(5)ను తన స్కూటర్‌పై ముందుభాగంలో కూర్చోబెట్టుకొని మాధవరం నుండి తమ గ్రామానికి వెళుతుండగా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన కటిక మెహబూబ్‌భాష తన కుమార్తెతో పాటు కోసిగి నుండి ఎమ్మిగనూరు పట్టణానికి వెళుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ వరిగడ్డి ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నిస్తూ నరసప్ప స్కూటర్‌ను బలంగా ఢీకొట్టాడు.ఈ సంఘటలో నరసింహులుతో పాటు మెహబూబ్‌భాష,కుమార్తె అయేషా కూడా గాయాలపాలయ్యారు.ముగ్గురిని మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే నరసింహులు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఆలూరులో జరుగు కురువ మహాసింహగర్జనను జయప్రదం చేయండి



**ఆస్పరి,డిసెంబరు 3,ప్రభాతవార్త :** ఈ నెల 24వ తేదీన ఆలూరులో జరుగు మాదాసి-మాదారి కురువ మహా సింహగర్జనను ప్రతిఒక్కరు కలిసి జయప్రదం చేయాలని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక చౌరస్తాలో కురువ సంఘం ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కురువ సంఘం నాయకులు వీరేంద్ర,ఉదయ్‌ల ఆద్వర్యంలో కురువ మహా సింహగర్జన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కురువ అనే మూడు అక్షరాలతో ఎస్‌సి,ఎస్‌టి, బిసి కులజాబితాలో కులంగా ఉండే అవకాశం లేదన్నారు. కురువ కులం కాదు కేవలం పదం మాత్రమే కురుబ,కుర్మ,బిసి,మాదాసి-మాదారి కురువ, ఎస్‌సి,బిసి కుల జాబితాలో ఉన్న కురుబ,కుర్మ కులాలకు అనుబంధం కులం కాదన్నారు. మాదాసి-మాదారి కురువ అంతర్‌భాగం ఆనాటి మన పూర్వికులకు చదువు లేని కారణంగా మాదాసి-మాదారి కురువ కులపత్రం పొందలేకపోయారన్నారు. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన మీసేవలు వచ్చిన తర్వాత బిసి లిస్టులో కురువ లేదన్నారు. గతంలో మాదాసి-మాదారి కురువ ఎస్‌సిలకు కురువ బిసి ఇచ్చిన వారికి నేడు కురుబ,కుర్మ బిసి కులపత్రాలు ఇచ్చి రెవెన్యూ అధికారులే తీవ్రంగా కులమార్పిడి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా తెలుసుకుని మా కులానికి కులపత్రం ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు మాదాసి-మాదారి కురువలను బిసిలుగానైనా..ఎస్‌సిలుగానైనా..గుర్తించి కులసర్టిఫికేట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కురువ మహాసింహగర్జనను నియోజకవర్గంలో ఉండే కురువ కులస్తులంతా కలిసివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు ఆస్పరి నాగభూషణం,మల్లేష్, అంజి, పక్కీరప్ప,లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి రూ.50 వేలు విరాళం



**బూదూరు(మంత్రాలయం),డిసెంబర్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూదూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జక్కయ్య తనమంచి మనసునుచాటుకున్నారు.నూతన చర్చి నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.వివరాల మేరకు నందవరం మండలం హాలహర్వి గ్రామంలో నూతన చర్చి నిర్మాణానికి జక్కయ్య రూ.50 వేలు ఆదివారం విరాళంగా అందజేశారు.ఈ నగదును హాలహర్వి సంఘపెద్దలు అయిన దాసు,ప్రభుదాసు,భాస్కర్‌లకు అందజేశారు.భగవంతుని దయవలన తన శక్తికొలది సహాయం చేసినట్లు జక్కయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు రాజు,ఆనంద్‌బాబు,శాంతిరాజు,దావీదు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బన్ని ఉత్సవాల్లో గాయపడ్డ వ్యక్తికి చిప్పగిరి జడ్‌పిటిసి ఆర్థిక సహాయం

**ఆలూరు,డిసెంబరు 3,ప్రభాతవార్త :** దేవరగట్టు బన్ని ఉత్సవాల్లో చెట్టు విరిగి కిందపడి కాలు విరిగిన వాల్మీకి పెద్దయ్యకు పంచాయతీరాజ్ వింగ్ అండ్ జోనల్ కర్నూలు,నంద్యాల జిల్లాల అధ్యక్షులు,చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్బంగా ఆదివారం మండల పరిధిలోని మణేకుర్తి గ్రామానికి చెందిన వాల్మీకి పెద్దయ్య దసరా బన్ని ఉత్సవాల్లో కాలు విరిగి గాయపడ్డాడు. ఆయన కుటుంబానికి అండదండగా ఉండాల్సిన ఇంటి పెద్ద, కాలువిరిగి ఉండడంతో కుటుంబ పోషణ భారంగా ఉండడంతో,నియోజకవర్గంలో ఇబ్బందుల్లో ఉన్న వారికి మొదటగా గుర్తొచ్చే వ్యక్తి చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి అన్నారు. అన్నా నాకు కాలువిరిగి కుటుంబ పోషణ భారం కావడంతో నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడంతో వెంటనే రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేసినట్లు భాదితుడు పెద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ఆలూరులో సంబరాలు

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మినారాయణ**



**ఆలూరు,డిసెంబరు 3,ప్రభాతవార్త** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన సందర్బంగా ఆలూరు నియోజకవర్గ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి,ఆలూరు అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మినారాయణ ఆద్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ,మల్లికార్జున ఖార్గే,రాహుల్‌గాంధీ,ప్రియాంకగాంధీల నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 6గ్యారెంటీలను అమలు చేసే దిశగా పరిపాలన కొనసాగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఏపిలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో తిరుగులేని శక్తిగా మారుతామన్నారు. విజయోత్సవ సంబరాల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దేవనకొండ మండల అధ్యక్షులు వెంకప్ప,ఆలూరు మండల అధ్యక్షులు తుంబళబీడు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## భవిషత్తుకు గ్యారెంటీ చంద్రబాబు



**నందికొట్కూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గ్యారెంటీ అని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య ఆధ్వర్యంలో పట్టణంలోని 15, 29 వార్డులలో భవిషత్తుకు గ్యారెంటీ చంద్రబాబునాయుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ళలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, విధ్వంశాలు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. 2024లో చంద్రబాబు అధికారం చేపట్టడం గ్యారెంటీ అని ప్రకటించిన పథకాలతో పాటు మరిన్ని పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, గోవర్ధనగిరి, నగముని, జమీల్, రసూల్, తెలుగుయుత నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో అధిక ధర పలుకుతున్న.. గోల్డుమిర్చి..!

: అధిక దిగుబడి రావడంతో హర్షం వ్యక్తం : రైతు శివప్రసాద్‌రావు



**మిర్చి సాగులో అతి దిగుబడులతో లబ్దిపొందే విదంగా మార్కెట్ రంగంలోకి కొత్తరకమైన మిర్చి రావడంతో ప్రజలు ఎంతగానో ఆసక్తిగా చూసేందుకు తరలి వెళ్లారు. 3 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన గోల్డుకలర్ మిర్చి పంటను పండించిన రైతు శివప్రసాద్‌రావు హర్షం వ్యక్తం చేశారు.**

**ఆత్మకూరు డిసెంబర్3,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని బాపణంతాపురం గ్రామంలో 7 ఎకరాల విస్తీర్ణంలో రైతు శివప్రసాద్‌రావు ఎండు మిర్చి పంటతో పాటు గోల్డుకలర్ మిర్చిని సాగుచేశారు. పంట చేతికి వచ్చిన సమయంలో గోల్డు కలర్‌మిర్చి మార్కెట్‌లో క్వింట రూ.35వేలు ఉందని రైతు తెలిపారు. మరో 4 ఎకరాలు ఎండు మిర్చి సాగు చేసిన్నట్లు తెలిపారు. గ్రామంలో మొదటిసారిగా గోల్డు కలర్ మిర్చిని పండించడంతో రైతులు ఆసక్తిగా తరలి వచ్చారు. ఎండు మిర్చి క్వింటకు రూ.14వేల నుంచి రూ.16వేల వరకు మార్కెట్‌లో ధర ఉండడంతో అత్యదికంగా రైతులు గోల్డుకలర్ మిర్చికి ప్రాధాన్యత చూపుతన్నారని వివరించారు. ఈ రకమైన మిర్చి సాగు చేసేందుకు రైతులు ఎంతోగానో అసక్తి చూపిస్తున్నారని రైతు శివప్రసాద్‌రావు ఆదివారం ప్రభాతవార్తతో తెలియజేశారు.

## పాదయాత్రలో ఇచ్చిన మాట.. తుంగలో తొక్కిన జగన్



**ఆదోని రూరల్,డిసెంబరు 3,ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో మాట ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాక ఆ మాటను పాతాళంలోకి తొక్కారని టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని బుడ్డేకల్‌లో టిడిపి నాయకుడు గిరిధర్ అధ్యక్షతన బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడిసె కృష్ణమ్మ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మండల మాజీ ఎంపిపి మురళీ,వడ్డేమాన్ గోపాల్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు రామకృష్ణ, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకుడు సాదిక్ వలి, ఖాదర్‌భాషా, లక్ష్మిరెడ్డి, సురేష్, బోయ ఈరన్న, నాగేంద్ర, మరెన్న, వేమన్న, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేదకర్ విగ్రహానికి నివాళిలు అర్పించిన మంత్రి



**నందికొట్కూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త:**

నందికొట్కూరు పట్టణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, మాజీ మంత్రి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఆదివార కర్నూలులో బెస్త కులస్తులు ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజన కార్యక్రమానికి హాజరై తిరిగి విజయవాడకు వెళతుండగా ఈ విషయం తెలిసిన స్తానిక బెస్త కులస్తులు బెస్తరాజు ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

## లాడ్జిలో విద్యుత్ ఉద్యోగి ఆత్మహత్య

**బేతంచెర్ల, డిసెంబర్3, ప్రభాతవార్త:**



పట్టణంలోని విశ్వాస్ లాడ్జిలో విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్ ఉద్యో గిగా పనిచేస్తున్న బొంత దిలీప్ కుమార్(35) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు పట్టణంలోని తసీల్‌పేటకు చెందిన దిలీప్ కుమార్ గత కొంత కాలంగా కుటుంబ కలహాలతో మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని భార్య శిరీషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖరప్ప తెలిపారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు కూమార్తెలు ఉన్నారు.

## కరెంట్ బిల్లులతో ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం - మాజీ ఎమ్మెల్యే

**కొలిమిగుండ్ల,డిసెంబర్3,ప్రభాతవార్త:**

సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కరెంట్ బిల్లులను దారుణంగా పెంచి ప్రజలను దోచుకుంటున్నాడు బనగానపల్లె టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ కరెంట్ బిల్లులు ఇప్పటికి 9సార్లు పెంచి ప్రజల సొమ్ము దోచుకుంటున్న అసమర్థ ప్రభుత్వం,గడిచిన నాలుగున్నర ఏళ్లలో కరెంటు బిల్లులు మూడురెట్లు పైగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లు దాటితే కరెంట్ బిల్లులు కట్టాలని బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైందని ఉద్యోగాలులేక యువత చెడుత్రోవ పడుతున్నారని ఉద్యోగాలు కల్పించడంలో విఫలం అయ్యారన్నారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని ఉత్తమ కుమార ప్రగల్భాలు పలికి



ముఖ్యమంత్రి అయ్యాక యువతను నట్టేట ముంచిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. యువగళం పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 20లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి మరియు ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తుమ్మలపెంట గ్రామ పంచాయతీలో 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.177లక్షలతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఇంకా రూ.87లక్షల రైతు రుణమాఫీ, రూ.13లక్షల పొదుపు రుణమాఫీ చేశామని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి, మల్లారెడ్డి, పరమేశ్వరరెడ్డి, బాయికాడి హుస్సేన్, సుధాకర్, లక్ష్మినారాయణరెడ్డి, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, నందిపాడు ప్రజలు, బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం ప్రజా జనరంజక పాలన చేస్తుంది : ఎంఎల్ఏ రాంభూపాల్‌రెడ్డి

**నంద్యాల, డిశంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి**

మా ప్రభుత్వం జనరంజక పాలన చేస్తుందని అందుకే వైసిపి అంటే జనంలో అదరణ లబిస్తుందని పాణ్యం యంయల్‌ఏ కాటసాని. రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా అదివారము పాణ్యంమండలం లోని యస్ కోట్టాల గ్రామంలో కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మా ప్రభుత్వం అదికారములోకి వచ్చిన పిదప ప్రతిఇళ్లు లక్ష నుండి రెండు లక్షలు వరకు లబ్దిపొందారని చెప్పారు. అందుకే వైసిపి ప్రభుత్వం ప్రజార ంజక పాలన చేస్తున్నదని చెప్పారు. తిరిగి అదికారములోకి వస్తే మరింత వేగముగా ప్రజలకు సేవ చేయాడానికి ముందుకు వస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో జెడ్‌టిసి సభ్యులు, యంపిటిసిలు, సర్పంచులు వైసిపి నాయకులు వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు..!



**కర్నూలు విద్య, డిసెంబరు 3, ప్రభాతవార్త:** దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీల ఎన్నికల్లో మూడు రాష్ట్రాలో బిజెపి ఘనవిజయం సాధించడం పట్ల ఆదివారం కర్నూలు నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలంకి రామస్వామి సీనియర్ నాయకులు పూల రంగస్వామి అధ్వర్యంలో భారీగా బానసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ దేశంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీష్‌గడ్‌లో బిజెపి ఘనవిజయం సాధించడం, తెలంగాణలో మెరుగైన ఫలితాలు సాధించడం సంతోషదాయకమన్నారు. ఈవిజయం ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తుందన్నారు. వచ్చే సార్వత్రీక ఎన్నికల్లో దేశంలో బిజెపి నరేంద్రమోడీ నాయకత్వంలో మూడవ సారి ఘనవిజయం సాధించడం తథ్యమన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కె రాఘవులు, సీనియర్ నాయకులు సందడి సుధాకర్, మధనమోహన్ అచారి, రాఘవేంద్ర, కందుకూరి సూర్యకుమార్, మహిళా మోర్చ అధ్యక్షురాలు మాలతీ, మైనార్టీ నాయకులు హవిలన్‌బాబు, త్రివిక్రం, యువమోర్చ నాయకులు, కటిక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో కర్నూలు జిల్లాకు ప్రథమస్థానం

**జూపాడుబంగ్లా, డిశంబర్ 3 ,ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి నూతన ఆలయ బింబ ప్రతిష్ట సందర్బంగా కీ.శే.లు ఆళ్ల సుబ్బారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారులు టిటిడి ఈఓ ధర్మారెడ్డి, నాగేశ్వరరెడ్డిలు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీలను టిడిడి ఈఓ ధర్మారెడ్డి ప్రారంబించారు. కర్నూలు జిల్లా పంచలింగాల గ్రామానికి చెందిన రైతు బైరిపోగు బుల్స్ వృషభాలు 4039.8 అడుగులు, వైఎస్ఆర్ జిల్లా సోమయాజుల పల్లి గ్రామానికి చెందిన యాగాల నరసయ్య, తాడిగోట్ల గ్రామానికి చెందిన వెంకట రామిరెడ్డిల వృషభాలు 3962.8 అడుగులు, అనంతపురం జిల్లా చెరువుల పల్లి గ్రామానికి చెందిన రైతు చాగలి చెన్న కేశవరెడ్డి వృషభాలు 3900 అడుగులు, తెలంగాణ రాష్టం నారాయణ పల్లి జిల్లా, జెక్కలేరు



గ్రామానికి చెందిన రైతు జెక్కలేరు భాష వృషభాలు 3818 అడుగులు,కర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన రైతు శుశాంక్ వృషభాలు 3778.5 అడుగులు, గుంటూరు జిల్లాకు చెందిన రాయపాటి విశ్వేశరావు, జూపాడుబంగ్లాకు చెందిన ఈదుల విష్ణువర్థనరెడ్డిల వృషభాలు 3768 అడుగుల దూరం లాగి ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ, ఐదవ. ఆరవ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.40వేలు, రూ.30వేలు, రూ.20 వేలు. రూ.10వేలు రూ.6 వేలు రూ.5 వేలు నగదును టిటిడి ఈఓ ధర్మారెడ్డి, నాగేశ్వరరెడ్డిలు మరియు కమిటీ కన్వీనర్లు హేమశేఖరరెడ్డి, లోకేశ్వరరెడ్డి, ఈదుల ఈశ్వరెడ్డి, శ్రీనివాసరెడిలు నగదు బహుమతులు అందజేశారు. మెత్తం 6 బహుమతులకు నగదును ధర్మారెడ్డి, నాగేశ్వరరెడ్డిలు సొంతంగా గెలుపొందిన వృభాల యజమానులకు అందజేశారు. పోటీలు తిలకించేందుకు రైతులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మారుతీశంకర్, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి , రైతులు పాల్గొన్నారు

## కార్తీక వనమహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే

**అవుకు,డిసెంబర్3,ప్రభాతవార్త:**

అవుకు పట్టణంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వనమహోత్సవానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు ఆయన తనయుడు కాటసాని ఓబుళరెడ్డి పాల్గొన్నారు. ముందుగా బలిజ సంఘం అధ్యక్షులు రామన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,కాటసాని ఓబుళరెడ్డిలను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అవుకు మండలంలో అత్యధిక ఓట్ల శాతం కలిగిన బలిజ సంఘం రాజకీయాల్లోకి రావాలని వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. బలిజ సంఘాల కోసం



రూ.1.20కోట్లతో కళ్యాణమండపం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే అత్యధికంగా ఇంటి స్థలాలు భూపంపిణీ కార్యక్రమంలో వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు రామన్న,ఉపాధ్యక్షులు నీరుకట్టు కిట్టన్న, మండల అధ్యక్షులు కంపిలి నారాయణ, ఉపాధ్యక్షులు జానపాటి మెడికల్ ప్రసాద్, జాయింట్‌సెక్రటరీ వేటూరి రమణ,మండల సెక్రటరీ చింతమాను వేణుగోపాల్,ట్రెజరర్ జక్కా మధు,సలహాదారులు శనగల వెంకటేశ్వర్లు,కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి వెంకటేశ్వర్లు,కాపు సంక్షేమ సంఘం నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు, కాపు సంక్షేమ సంఘం యువజన జనరల్ సెక్రటరీ కునుకుంట్ల హరి,గౌరవ సలహాదారులు శివన్న,బశెట్టి శ్రీరాములు, గం డ్రాయుడు,దొర్నిపాడు గోపాల్,ఎల్లాల శ్రీనివాసులు,పల్లె వెంకటేశ్వర్లు, రామచంద్రుడు, సుబ్బరాయుడు,దంతెల రమణ,కిశోర్,సంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఐజి పూజలు



**మహానంది, డిసెంబరు 3 ప్రభాతవార్త:**

ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం కర్నాటక ఐజి అశ్వన్‌కుమార్ శర్మ కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆలయ ఈఓ చంద్రశేఖరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రతే ్యక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వవచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్య క్రమంలో ఆలయ వేదపండితులు శాంతారామ్‌బట్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొనా ్నరు.

## 4న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమము

**నంద్యాల, డిశంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**



ఈనెల 4వ లేదిన సోమవారము జగనన్నకు చెబుదాము స్పందన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు మనజీర జిలానీ చెప్పారు. సోమవారము ఉదయం 9.30నిమిషాలకు గంటలకు నంద్యాల పట్టణంలోని వైయస్అర్ సెంటినరీ హాలుల్లో విన్నూత తరహాల్లో జగనన్నకు చెబుదాము కార్యక్రమము ఉంటుందని చెప్పారు. ప్రజలనుండి పిర్యాదులు స్వీకరించే స్పందనకార్యన్రకమానికి డిశంబరు 4వ తేదిన ఉదయం 9.320నిమిషాలకు జిల్లా స్థాయి అదికారులు హజరు కావాలని అయన సూచించారు. అలాగే జిల్లాకేంద్రములో పాటు,డివిజన్, మండల కేంద్రాల్లో యదావిదిగా జగనన్నకుచెబుదాం కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు అయన చెప్పారు.

## ఆపదలో అండగా సిఎం సహాయ నిధి

**తుగ్గలి,డిసెంబరు 3,ప్రభాతవార్త :**



తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని కొత్తపల్లి గుడిసెలు గ్రామానికి చెందిన వల్లాగి సుధాకర్ అనే రైతు తన పొలంలోని సెరికల్చర్ షెడ్డు గత కొద్ది నెలల క్రితం దగ్ధం కావడం జరిగింది. అయితే ఆ రైతుకు సిఎం సహాయ నిధి కింద ఆదివారం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేతుల మీదుగా రూ.5లక్షల చెక్కును నష్టపోయిన రైతుకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ పేదవారికి సిఎం సహాయ నిధి ఆపదల్లో అండగా నిలుస్తుందన్నారు. అనారోగ్య సమస్యతో భాదపడుతున్న వారికి సిఎం సహాయ నిధి ఎంతో బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తిమ్మారెడ్డి,రంగనాథ్‌రెడ్డి,నాగిరెడ్డి,వెంకటయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల ఓట్లతో గెలిచారు..రోడ్డు వేయడం మరిచారు..!



**ఆదోని,డిసెంబరు 3,ప్రభాతవార్త**

ఆదోని ఎమ్మెల్యే ప్రజల ఓట్లతో గెలిచారు..రోడ్డు వేయడం మాత్రం మరిచారని..జనసేన నాయకులు స్పష్టం చేశారు. ఆదోనిలో గుంతల మయంగా ఉన్న రహదారిని మట్టితో పూడ్చి రాకపోకలకు ఇబ్బందికరంగా లేకుండా చేసిన జనసేన నాయకులు పట్టణంలో స్థానిక గర్ల్స్ కళాశాల,డిఎస్‌పి కార్యాలయం వెళ్ల ప్రధాన రహదారి గుంతలు పడి ఉండడంతో వాహనదారుల రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారింది. జనసేన ఆదోని ఇంచార్జ మల్లప్ప ఆదేశాల మేరకు జనసేన నాయకులు 4ట్రాక్టర్ల మట్టి తోలించి ఆదివారం గుంతలను పూడ్చి మరమత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ప్రజల పట్ల విశ్వాసం ఉంచి స్థానిక ప్రధాన రోడ్డు మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలోనే రహదారులు ఇలా ఉంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లో దారులు ఏ స్థితిలో ఉంటాయో ప్రజలు ఊహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణాల్లో కాంగ్రెస్ విజయం



: జిల్లా వ్యాప్తంగా సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

**నంద్యాల, డిశంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి :** చితికిల పడ్డా కాంగ్రెస్ మెల్ల మెల్లగా ఒక్కొక్క రాష్ర ంలో కర్ణాటక, నేడు తెలంగాణాలో కాంగ్రెస్ విజయంసాదించడముతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా పార్టి శ్రేణఫులు సంబరాలు జరుపుకుంటున్నారని బనగానపల్లె కన్వినరు బాలు యాదవ్ చెప్పారు. అదివారము అయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతే ్యక తెలంగాణా ఇచ్చిన పిదప దేశం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టి ఒక్క సారిగా చితికి పడింది. దీనితో అన్ని రాష్టంలో కాంగ్రెస్ పార్టి బతికించుకోవడానికి అపార్టి జాతాయ అగ్రనేత రాహుల్ గాందీనానా తంటాలు పడుతున్నారు. అందులో బాగంగానే అయన ఏకంగా దేశ వ్యాప్తంగా పాదయాత్రము చేపట్టారని బాలు చెప్పారు. అయితే ఇదే సమయంలో అయనను బిజేపి ప్రభుత్వం కేసులో ఇరికించి సభ్యత్వాన్ని రద్దు చేయించాలని చూసింది. అయితే రాహుల్ మేల్కొని సుప్రిం కోర్టులో విజయం సాదించారు. ఇలాంటి తరుణంలో కర్ణాటక ఎన్నికలు రావడము జరిగిందని చెప్పారు ఈ ఎన్నికల్లో బిజేపి చితికిల పడింది. అక్కడ కాంగ్రెస్ పార్టి పూర్వ వైభవమునకు వస్తుందన్నారు. అయితే నేడు తెలంగాణాల్లో కూడా కాంగ్రెస్ పార్టి పూర్తి మెజార్టి సాదించిందని చెప్పారు. దీనితో మాకు పూర్వవైభవము దకు ్కతుందనే విశ్వాసము ఉందన్నారు. ఇక మిగిలింది ఎపి. ఇక్కడ 2024లో అపరేషన్ చేస్తామని చెప్పారు. ఎపిలో తిరిగి పాగ వేస్తామనే దౌర్యము ఉందని చెప్పారు. కర్ణాటక ఎన్నికల లింకుతో తెలంగాణాలో విజయ డంఖా మ్రోగించారు ఇక్కడి లింకుతో ఎపిలో పాగ వేసి విజయ తీరాలకు తీసుకుని వస్తామని చెప్పారు.

## రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం

**– ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్,సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్**

**ఆదోని రూరల్,డిసెంబరు 3,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటుందని నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్,సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ హాల్ నందు అసైన్డ్‌మెంట్ వ్యవసాయ భూముల పట్టాలు,ఇనాం,ఎల్‌పిఎస్ రుణవిముక్తి పత్రాలు వ్యవసాయ స్వేచ్ఛ సంపూర్ణ భూమి హక్కుల పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో అధిక ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి,డిటి రజనీకాంత్‌రెడ్డి,రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.